**Lang. Code : 18**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

# TAJ 19-II

**प्रश्न-पत्र II / PAPER II**
**तेलुगु भाषा परिशिष्ट**
**Telugu Language Supplement**
**भाग IV & V / PART IV & V**

**परीक्षा पुस्तिका संकेत**
**Test Booklet Code**

**W**

**परीक्षा पुस्तिका संख्या**
**Test Booklet No.**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **W** । यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **W**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______________________
Name of the Candidate (in Capitals) :
अनुक्रमांक : (अंकों में) ______________________
Roll Number : in figures
: (शब्दों में) ______________________
: in words
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ______________________
Centre of Examination (in Capitals) :
परीक्षार्थी के हस्ताक्षर : ____________ निरीक्षक के हस्ताक्षर : ____________
Candidate's Signature : Invigilator's Signature :
Facsimile signature stamp of
Centre Superintendent ______________________

W

**Lang. Code : 18**

# TAJ 19-II

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

## ప్రశ్న పత్రం II
## తెలుగు భాష సప్లిమెంట్
## భాగము IV మరియు V

పరీక్ష పుస్తక సంకేతం

**W**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **W.** జవాబు పత్రాలలో **సైడ్-2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాష I — (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం V : భాష II — (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రంపేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________________

Facsimile signature stamp of

Centre Superintendent ____________________

అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని ఉన్నట్లయితే భాగము - **IV** లోని (ప్రశ్న సంఖ్య **91-120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120],** if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

# భాగము – IV

## భాష –I

## తెలుగు

| |
|---|
| అభ్యర్థులు తెలుగును భాష – I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి. |

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

అసంతృప్తులైన భారతీయులను ఏదో విధంగా అనునయించి ఊరుకోబెట్టాలని 1931 ఆగస్టులో బ్రిటన్‌లో అప్పుడు రామ్సే మెక్డొనల్డ్ ప్రధానిగా అధికారంలో వున్న లేబర్ పార్టీ ప్రభుత్వం రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది. దానికి కాంగ్రెసు తరపున గాంధీ హాజరయ్యాడు. చర్చలు జరిగాయి కాని సమావేశం ఎట్టి నిర్ణయానికి రాలేక విఫలమైపోయింది.

సమావేశం నుంచి తిరిగి వచ్చాక గాంధీని ప్రభుత్వం మరొకసారి అరెస్టు చేసి పూనే సమీపాన యరవాడ జైలులో నిర్బంధించింది. భారతీయులను విభజించి పాలించడం బ్రిటన్ ఎత్తుగడ కనుక 1932 ఆగస్టులో అదివరకు నుంచి ముస్లిముల విషయంలో అమలులో వున్న ప్రత్యేకపు ఎలక్టరేట్లు కాక, హరిజనులను సవర్ణుల నుంచి అన్ని విధాలుగా వేరుచేసే ఉద్దేశంతో వారికి వేరే ఎలక్టరేట్లు (దాన్నే కమ్యూనల్ అవార్డు అంటారు) ఏర్పాటు చేసింది. ఈ దురంతాన్ని ప్రతిఘటిస్తూ గాంధీ 1932 సెప్టెంబరులో ఆమరణ నిరాహార దీక్ష వహించాడు. ఆయన చర్య దేశంలో గొప్ప సంచలనం కలిగించింది. సవర్ణులు, అస్పృశ్యులు వేర్వేరు ఎలక్టరేట్లకు బదులు హరిజనుల రిజర్వుడు సీట్ల సంఖ్యను హెచ్చింపునకు అంగీకారానికి వచ్చి ఒక ఒడంబడికపై సంతకం చేశారు. దానికి బ్రిటన్ కూడా విధిలేక అంగీకరించింది. కలకత్తా నుంచి టాగోర్ హుటాహుటిగా వచ్చి ఆరవరోజున నారింజరసం అందించడంతో గాంధీ నిరాహారదీక్షను విరమించాడు.

1933 ఆగస్టులో గాంధి సబర్మతి నంచి వార్ధా వచ్చి అక్కడ సేవాగ్రాం పేరుతో ఆశ్రమం నెలకొల్పుకుని శాశ్వత నివాసం ఏర్పరచుకున్నాడు. తిరిగి రాజకీయ స్తబ్ధత, హరిజన్ వారపత్రిక స్థాపన, హరిజనోద్ధరణ కార్యక్రమం, ఖాదీ ఉద్యమం మొదలైన వాటితో కొన్నాళ్లు గడిచాయి.

1939లో జర్మనీ ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభించినప్పుడు బ్రిటన్ ఇండియాను కూడా యుద్ధంలో పాల్గొంటున్న దేశంగా ప్రకటించింది. తమ అనుమతిగాని, తమతో సమాలోచనగాని లేకుండా అలా ప్రకటించడానికి అసమ్మతిగా అప్పటికే 1935 ఇండియా చట్టం క్రింద 1937

నుంచి వివిధ రాష్ట్రాలలో ఎన్నికై అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వాలు రాజీనామా చేశాయి. బ్రిటిష్ ప్రధాని చర్చిల్ భారతీయులను సముదాయించడానికి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను ప్రత్యేక దూతగా పంపించాడు. కాని ఆయన దౌత్య కృషి విఫలమైంది. మరొక వైపున ముస్లింలీగ్ నాయకుడు మహమ్మదాలీ జిన్నా ముస్లిం అధిక సంఖ్యాక ప్రాంతాల ప్రాతిపదికపై దేశ విభజన, పాకిస్తాన్ ఏర్పాటును కోరుతూ మొండిపట్టుపట్టాడు. ఆ పరిస్థితులలో కాంగ్రెసు గాంధి నాయకత్వాన 1942 ఆగస్టు 8వ తేదీన బొంబాయిలో సమావేశమై, బ్రిటిష్ వారిని తక్షణం దేశం నంచి తరలి పోవాలని కోరుతూ క్విట్ ఇండియా తీర్మానం చేసింది. గాంధితో సహా మళ్లీ వేలాదిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అరెస్టు, దారుణ దమననీతి, అల్లర్లు గాంధి పూనేలోని ఆగాఖాన్ ప్యాలెస్‌లో ఖయిదీగా వుండగానే మొదట (1942) ప్రియ సహచరుడు మహదేవ్ దేశాయి, ఆ తర్వాత (1944) సహధర్మచారిణి కస్తుర్బా మరణించారు.

క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా జరిగిన అల్లర్లకు తనపై వచ్చిన బాధ్యతా నిందను మాపుకొనడానికి 1943 ఫిబ్రవరిలో గాంధి 21 రోజుల ఉపవాస దీక్ష ప్రారంభించాడు. ఉపవాసానంతరం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో తమ నిర్బంధంలో ఆయన మరణిస్తే రాగల నిందను తప్పించుకొనడానికి వైస్రాయ్ వేవెల్ గాంధిని విడుదల చేశాడు.

యుద్ధానంతరం జర్మనీ ఓడిపోయి మిత్రరాజ్యాలు గెలిచినా బ్రిటన్ ఆర్థికంగా పూర్తిగా చితికిపోయింది. టోరీ ప్రభుత్వ స్థానంలో అట్లీ ప్రధానిగా లేబర్ పార్టీ ప్రభుత్వానికి వచ్చింది. మరొకవైపు ఇండియాలో అశాంతి నానాటికి తీవ్రమవుతున్నది. ఇక దాన్ని తన వలసగా కొనసాగించటం సాధ్యంకాదని, స్వాతంత్ర్య ప్రధానం చేయటం తప్పనిసరి అని బ్రిటన్ గ్రహించింది. భారతీయులకు అధికారం బదిలీ చేయడానికి నిర్దిష్ట ప్రణాళికను రూపొందించే నిమిత్తం లార్డ్ పెతిక్ లారెన్స్ నాయకత్వాన ముగ్గురు సభ్యులతో బ్రిటిష్ ప్రభుత్వం ఒక క్యాబినెట్ మిషన్ (మంత్రివర్గ దౌత్య సంఘం)ను ఇండియాకు పంపించింది.

**91.** గాంధీ సబర్మతి నుండి వార్ధా వచ్చిన సంవత్సరం

(1) 1931 (2) 1932

(3) 1933 (4) 1939

**92.** క్విట్ ఇండియా తీర్మానం ఈ సంవత్సరంలో జరిగింది.

(1) 1942 (2) 1943

(3) 1933 (4) 1932

**93.** కస్తూర్బా గాంధీ మరణించిన సంవత్సరం

(1) 1942 (2) 1943

(3) 1944 (4) 1937

94. ముస్లింలీగ్ నాయకుడు ఎవరు ?
(1) ఆగాఖాన్
(2) మహ్మదాలీ జిన్నా
(3) మహదేవ్ దేశాయ్
(4) లార్డ్‌పెతిక్ లారెన్స్

95. 'సేవాగ్రాం' అనేది
(1) ఆశ్రమం (2) జైలు
(3) ఉద్యమం (4) ప్యాలెస్

96. లేబర్ పార్టీ రౌండు టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిన సంవత్సరం
(1) 1932 (2) 1939
(3) 1943 (4) 1931

97. 1932 సెప్టెంబర్‌లో గాంధీ చేసిన ఆమరణ నిరాహార దీక్షను విరమింప జేసిన వారు
(1) రామ్సే మేక్డొనాల్డ్
(2) టాగోర్
(3) మహదేవ్ దేశాయ్
(4) కస్తూర్బా

98. జర్మనీ రెండవ ప్రపంచ యుద్ధాన్ని మొదలు పెట్టిన సంవత్సరం
(1) 1943 (2) 1937
(3) 1935 (4) 1939

99. భారతీయులను సముదాయించటానికి పంపబడిన దూత ఎవరు ?
(1) రామ్సే మెక్డోనల్డ్
(2) లార్డ్ పెతిక్ లారెన్స్
(3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
(4) ఆట్లీ

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన కవితను/పద్యం చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు **100** నుండి **105** వరకు సరైన సమాధానములు రాయండి.

అరుణ శాలి కణిశములు శుకాలి గఱచుకొనుచు నం
బరతలమున నోలి నెగసి పాఱు; దిగ్వధూచయం బరయ( జెలువ మెస(గు శారదాగమమున నుత్సవో
త్కరవిభాతి( దోరణములు గట్టినట్టు లందమై.

100. 'దిగ్వధూచయము' లోని అలంకారము
(1) ఉపమ
(2) రూపకము
(3) నిదర్శనము
(4) దృష్టాంతము

101. 'శుకాలి' అంటే అర్థం
(1) హంసల వరుస
(2) కోకిలల వరుస
(3) చిలుకల వరుస
(4) పావురముల వరుస

102. ఈ పద్యం ఏ వృత్తానికి చెందింది ?
(1) ఉత్పలమాల వృత్తము
(2) చంపకమాల వృత్తము
(3) శార్దూల వృత్తము
(4) ఉత్సాహ వృత్తము

**103.** ఈ పద్యంలోని యతి చెల్లింపు ఈ విధంగా ఉంది. (యతి మైత్రి)

(1) మొదటి అక్షరమునకు అయిదవ గణంలోని మొదటి అక్షరానికి

(2) ద్వితీయాక్షరానికి అయిదవ గణంలోని మొదటి అక్షరానికి

(3) ద్వితీయాక్షరానికి నాలుగవ గణంలోని మొదటి అక్షరానికి

(4) తృతీయ అక్షారానికి అయిదవ గణంలోని మొదటి అక్షరానికి

**104.** ప్రతిపాదంలోనూ ఈ పద్యంలో ఉన్న గణములు

(1) వరుసగా ఆరు సూర్యగణములు ఒక సగణము.

(2) వరుసగా ఏడు సూర్యగణములు ఒక గురువు.

(3) వరుసగా ఆరు సూర్యగణములు ఒక గురువు.

(4) వరుసగా ఐదు సూర్యగణములు రెండు లఘువులు.

**105.** ఈ కవితలో ఏ ఋతువు వర్ణింపబడింది ?

(1) శరదృతువు

(2) హేమంత ఋతువు

(3) వర్ష ఋతువు

(4) శిశిర ఋతువు

**106.** పద్య బోధనలో ఈ క్రింది వానిలో ఏది ముఖ్యమైంది ?

(1) ప్రతి పద్యం ఒక స్థిర నిశ్చితార్థం కలిగి ఉండటం.

(2) బహుళార్థాలను పద్యం కలిగి ఉండటం.

(3) సామాజిక అంశాలను పద్యం ప్రతిఫలించక పోవటం.

(4) పద్యం ఎటువంటి ఉద్వేగ కోణాన్ని ప్రతిఫలించక పోవటం.

**107.** ఒక ఉపాధ్యాయి తరగతి గదిలో నివేదిక రాయటం (రిపోర్ట్ రైటింగ్) గురించి బోధిస్తూ, విద్యార్థులకు వార్తాపత్రికలో ప్రచురితమైన కొన్ని నివేదికల కత్తిరింపులను వారికిచ్చింది. వాటిని వారు చదివి తమ పరిశీలనలను వ్రాయమని కోరింది. తరగతి గదిలో ఉపాధ్యాయురాలు వాడిన వార్తాపత్రిక కటింగ్‌లను ఏమంటారు ?

(1) బోధనోపకరణం

(2) అభ్యసనోపకరణం

(3) బోధన, అభ్యసన సామగ్రి

(4) బోధనా పద్ధతి మరియు వ్యూహాలు

**108.** భారతదేశంలో భాషా కుటుంబాలు ఎన్ని ?

(1) నాలుగు (2) ఆరు

(3) ఎనిమిది (4) పది

**109.** భాషా తరగతి గదిలో మాతృ భాషను ఉపయోగించటాన్ని ఏ భాషా బోధన పద్ధతి నిషేధిస్తుంది ?

(1) ప్రత్యక్ష పద్ధతి

(2) భాషా శ్రవణ పద్ధతి (ఆడియో లింగ్వల్)

(3) నిమగ్న పద్ధతి (ఇమ్మర్సన్ మెథడ్)

(4) సహజ పద్ధతి

**110.** ఒక ఉపాధ్యాయుడు తరగతిలో భాషాబోధన చేస్తూ విజ్ఞానశాస్త్రం మరియు సామాజిక శాస్త్రాల నుండి ఉదాహరణలు ఇచ్చాడు. ఇటువంటి విధానం ఏమని పిలవబడుతుంది ?
(1) విజ్ఞాన శాస్త్రం మరియు భాషా బోధన
(2) పాఠ్య ప్రణాళికాతీత భాషా బోధన
(3) TPR పద్ధతి
(4) CLT పద్ధతి

**111.** భాషాభ్యసనంలో జ్ఞానాత్మక దృక్పథం (కాగ్నిటివ్ పర్స్పెక్టివ్) దేనిని నొక్కి చెపుతుంది ?
(1) దోషాలన్నవి భాసాభ్యసన క్రమంలో సహజమైనవి.
(2) భాష అభ్యసనకు అలవాటు ఏర్పడే క్రమం దోహదం చేస్తుంది.
(3) ఉపాధ్యాయుడు జ్ఞాపకం చేసుకోవడాన్ని సంభాషణల పునరుచ్చారణలను ప్రోత్సహించాలి.
(4) సాధ్యమైనంత వేగంగా పొరపాట్లు సవరించబడాలి. లేకపోతే అవి విద్యార్థుల మస్తిష్కంలో స్థిరపడిపోతాయి.

**112.** విద్యార్థులు సరిగా పరీక్షలు రాయకపోవడానికి గల కారణాలు గుర్తించడానికి ఉపాధ్యాయుడు రూపొందించిన పరీక్షను ఏమంటారు ?
(1) నిపుణతా పరీక్ష (ప్రొఫీషియన్సీ టెస్ట్)
(2) నిర్ధారణ పరీక్ష (డయాగ్నస్టిక్ టెస్ట్)
(3) సాధక పరీక్ష (ఎఛీవ్‌మెంట్ టెస్ట్)
(4) సమగ్ర పరీక్ష (సమ్మేటివ్ టెస్ట్)

**113.** ఆరవ తరగతికి భాషను బోధించే బోధకురాలు భాషాపరీక్ష పత్రాలను పరిశీలించాక విద్యార్థులకు సరైన ప్రమాణాలు లేవని గుర్తించి, మరొక పరీక్షను రూపుదిద్ది నిర్వహించింది. ఈ పరీక్షను ఏమంటారు ?
(1) అంశిక పరీక్ష (ఫార్మేటివ్)
(2) సమగ్ర పరీక్ష (సమ్మేటివ్)
(3) నిర్ధారణ పరీక్ష (డయాగ్నస్టిక్)
(4) సాకల్య పరీక్ష (క్యుమ్యులేటివ్)

**114.** ఒక భాషా బోధకురాలు ఒక తరగతి గదిలో పాఠం చెప్పాక తన డైరీలో ఇలా రాసుకుంది “విద్యార్థులు భాషా క్రీడ ద్వారా బోధించడాన్ని ఆస్వాదించారు. మరియు ఉత్సాహంగా పాల్గొన్నారు. కానీ, గ్రూపు 3 మాత్రం ఆశించిన స్థాయిలో ఉద్దేశిత లక్ష్యాన్ని సాధించడంలో ఇబ్బంది పడ్డారు” ఇది దేనిని సూచిస్తుంది ?
(1) మూల్యాంకనం
(2) సంఘటన నమోదు
(3) ప్రతిఫలనాత్మక చింతన
(4) పరిశీలన

**115.** ఒక సమర్థుడైన భాషా బోధకుడు
(1) పాఠ్యపుస్తకాలలో ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు విద్యార్థులు నేర్చుకునేలా చేస్తాడు.
(2) పాఠ్యపుస్తకాన్ని ఉపయోగిస్తూనే, దానిని దాటి ముందుకు పోతాడు.
(3) పూర్తిగా పాఠ్యపుస్తకం మీదనే ఆధారపడ్డ ప్రశ్న పత్రాలను రూపొందిస్తాడు.
(4) నిర్దేశించబడిన పాఠ్యపుస్తకాన్ని దాటి వెళ్ళడు.

**116.** భాష నేర్చుకోవడంలో ఈ క్రింది వాటిలో ఏది అత్యంత ముఖ్యమైనది ?
(1) పాఠ్య పుస్తకం
(2) ఉపవాచకం (సప్లిమెంటరీ రీడర్)
(3) బాల సాహిత్యం
(4) కార్యకలాప పత్రం

**117.** ఈ క్రింది వాటిలో ఏది అభ్యాసకుల సృజనాత్మకతను పెంపొందింపజేస్తుంది ?
(1) పరీక్షలలో అధిక మార్కులు సాధించమని విద్యార్థులకు బోధించటం.
(2) వారి అనుభవం మేరకు స్వేచ్ఛగా రాయమని వారికి అవకాశం కల్పించడం.
(3) విద్యార్థులను నీతి కథలు చదవమని, రాయమని ప్రోత్సహించటం.
(4) నేర్చుకోవడం పట్ల ఆసక్తిని పెంచుకోమని కోరటం.

**118.** భాషలో 'మైండ్ మ్యాపింగ్' అంటే ?
(1) మైండ్ బొమ్మను చిత్రించటం.
(2) ఒక కథలో లేదా కవితలో గానీ చర్చించిన అంశపరిధిని చిత్రించమనటం.
(3) ఒక సాహస విషయమై కార్యప్రణాళికను సమర్పించమని విద్యార్థులను కోరటం.
(4) విద్యార్థులు అవగత పరచుకోవటం, కొత్త భావాలు సృష్టించుకోవటం, సంబంధాలు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించటం.

**119.** లేఖన నైపుణ్యాన్ని పెంపొందించటంలో ప్రధానమైనది ఏది ?
(1) చక్కటి చేతిరాతతో వ్రాయడం.
(2) అక్షరాలు తప్పులు పోకుండా రాయడం (స్పెల్లింగ్)
(3) అందించిన సూచికలను, సూచనలను ఉపయోగిస్తూ వ్రాయడం.
(4) లేఖనంలో స్వంత అభిప్రాయాలు, భావనలు, అభిప్రాయాలు వ్యక్తపరుస్తూ వ్రాయడం.

**120.** పఠనం చదువరికి ఆనందాన్ని కలిగిస్తూనే, సాధారణ పఠనాన్ని పెంపొందించే నైపుణ్యాన్ని ఏమంటారు ?
(1) తీక్షణ పఠన నైపుణ్యం (ఇంటెన్సివ్ రీడింగ్)
(2) విస్తార పఠన నైపుణ్యం (ఎక్స్‌టెన్సివ్ రీడింగ్)
(3) పూర్వ-పఠన నైపుణ్యం (ప్రి-రీడింగ్ )
(4) అనంతర పఠన నైపుణ్యం (పోస్ట్-రీడింగ్)

**అభ్యర్థులు తెలుగును భాష-II** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - **V లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150],** if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

## భాగము – V

## భాష – II

## తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **121** నుండి **128** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానం రాయండి.

"అర్థావబోధే నిరపేక్షతయా పదజాతం యత్ర ఉక్తం తద్ నిరుక్తం" అని సాయణుడు అర్థాన్ని బోధించే పదసమూహం యొక్క సంగ్రహమే నిరుక్తమని చెప్పాడు. దీన్ని బట్టి నిరుక్తంలో శబ్దం గౌణమై అర్థం ప్రధాన మౌతున్నది. వ్యాకరణంలో శబ్దాలను గూర్చిన చర్చ అధికంగా వుంటుంది. అర్థావబోధ కలిగించటం వ్యాకరణం యొక్క ఉద్దేశం కాదు. వేదార్థాన్ని తెలుసుకోవడానికి నిరుక్తం అత్యావశ్యకమైన అంగం. 'నిరుక్త' మంటే 'వ్యుత్పత్తి' అని అర్థం. ప్రతి శబ్దం వ్యుత్పన్నమని అతని అభిప్రాయం. ప్రాచీన వైయాకరణుల్లో శాకటాయనుని మతం కూడ ఇదే. శాకటాయనున్ని నిరుక్తకారుడు యాస్కుడు స్మరించాడు. ఒకొకసారి ఒక్క పదానికి వేరు వేరు వ్యుత్పత్త్యర్థాలు కూడ ఇయ్యబడినవి. పదాల వ్యుత్పత్త్యర్థాలను నిర్ణయించటం భారతదేశంలో ప్రాచీనకాలంలోనే వైజ్ఞానిక పద్ధతిలో జరిగింది. ఈ పద్ధతి పాశ్చాత్యులను మిక్కిలి ఆకర్షించింది. వారివారి భాషా పదాలకు అర్థాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస వారికి దీని అధ్యయనం ద్వారా కలిగింది. 'దుహి ' శబ్దానికి "దుహతి ఇతి దుహితా" - '(ఆవు) పాలను పిండేది' – అని అర్థం. అంటే ఇంట్లో ఆవు పాలను పిండటం కూతురు బాధ్యత అయినట్లు ఈ వ్యుత్పత్త్యర్థాన్ని బట్టి తెలుస్తున్నది. 'దుహిత' శబ్దం గ్రీకు, లాటిన్, జర్మన్; ఇంగ్లీష్, పారసీ భాషలన్నిటిలో సమానంగా వున్న శబ్దం. జర్మన్ భాషలో "టోఖ్టర్" అని, ఇంగ్లీషులో "డాటర్" అని, ఫారసీ భాషలో "దుఖ్తర్" అని ఇప్పటికీ వాడుకలో ఈ పదం వున్నది. ఇదే విధంగా ఇండో – యూరోపియన్ భాషలోని సామాన్య పదాలను, వాటి వ్యుత్పత్త్యర్థాలను గ్రహించి పాశ్చాత్య విద్వాంసులు ఆదిమ ఆర్యుల జీవిత విధానాన్ని నిర్మించటానికి ప్రయత్నించారు.

శబ్ద వ్యుత్పత్తిని చెప్పటం నిరుక్త శాస్త్ర ప్రయోజనం. వేదమంత్రాలను అర్థం చేసుకోవటానికి వాటిల్లోని పదాల వ్యుత్పత్త్యర్థం తెలుసుకోవటం చాలా అవసరం. మొదట వ్యాకరణాలు కూడ శబ్దాల వ్యుత్పత్తిని గూర్చి చేప్పేవి. కాని అవి కేవలం వ్యుత్పత్తర్థ్యాలను చెప్పటానికి పుట్టినవి కావు. నిరుక్తం కేవలం వేద శబ్దాలను వివరించటానికే పుట్టింది. కాని నిరుక్తకారునికి వ్యాకరణ జ్ఞానం చాల అవసరం. - "నా వైయాకరణాయ" అని యాస్కుడు అన్నాడు. నిరుక్తం నిఘంటువుకు టీక వంటిదని చెప్పవచ్చును. మొదట నిఘంటు గ్రంథాలు పుట్టినవి. ఈ నిఘంటువుల్లో కఠినమైన వేద శబ్దాలు క్రమబద్ధంగా సంకలితమైనవి. అటువంటి నిఘంటువులు పూర్వ కాలంలో చాలా వుండేవి. ఇప్పుడు ఒక్కటి మాత్రమే మిగిలింది. దాన్ని కశ్యపుడు కూర్చినాడని మహాభారతంలో చెప్పబడింది. యాస్కుడు ఈ నిఘంటువుకు వ్రాసిన నిరుక్తమే మనకు ఇప్పుడు లభిస్తున్నది. నిఘంటువును కూడ యాస్కుడే కూర్చినాడని అంటారు. నిరుక్త గ్రంథాలు కూడ పూర్వకాలంలో చాలా వుండేవి. కాని అవన్ని వినష్టమైనవి. దుర్గాచార్యుని అనుసారం 14 నిరుక్త గ్రంథాలుండేవి. యాస్కుడు 12 మంది నిరుక్తకారులను పేర్కొన్నాడు. వారు – అగ్రాయణ, ఔపమన్యవ, ఔదుంబరాయణ, జీర్ణనాభ, కాత్థక్య, క్రౌష్టుకి, గార్గ్య, గాలవ, తైటీకి, వార్ష్యాయణి, శాకపూణి, స్థౌలాష్ఠీవి, పదమూడవ నిరుక్తకారుడు స్వయంగా యాస్కుడు. మరి దుర్గాచార్యుడు పేర్కొన్న పధ్నాల్గవ నిరుక్తకారుడెవరో తెలవదు. యాస్కుడు శాకపూణి అభిప్రాయాలను చాల ఉట్టకించాడు. బృహద్దేవత, పురాణాదుల్లో కూడ శాకపూణి పేర్కొనబడినాడు. యాస్కుడు శాకపూణిని తనకన్నా విరుద్ధాభిప్రాయాలు కలవాడిగా పేర్కొన్నాడు. ఇక ఇతర నిరుక్తకారుల అభిప్రాయాలు ఎట్లా వుండేవో మనకంతగా తెలియరాలేదు. ఈ నిరుక్తకారుల గ్రంథాలేవీ మనకు దొరకలేదు. ఇప్పుడు ఒక్క యాస్కుని నిరుక్తమే దొరుకుతున్నది. ఇదే వేదాంగాంతర్గతమైన నిరుక్తశాస్త్రానికి ప్రతినిధిగా వున్నది. నిరుక్తంలో 12 అధ్యాయాలున్నవి. ఇవిగాక చివరి రెండు పరిశిష్ట రూపమైన అధ్యాయాలున్నవి. అంటే మొత్తం నిరుక్తంలో 14 అధ్యాయాలున్నవి. సాయణ, ఉవ్వటాది ఆచార్యులు ఈ 14 అధ్యాయాల నుంచి ఉద్ధరణలను ఇచ్చారు. 12 అధ్యాయాలకే యాస్కుడు కర్త అని సాయణుడు అంగీకరించాడు. యాస్కుడు పాణినికి పూర్వుడనటం నిశ్చయం. అంటే అతడు క్రీ.పూ 7,8 శతాబ్దాల వాడనుకోవచ్చును. మహాభారతం శాంతిపర్వంలో నిరుక్తకారుడు యాస్కుడు

స్మరింపబడినాడు. గ్రంథారంభంలో యాస్కుడు నిరుక్తశాస్త్ర సిద్ధాంతాలను గూర్చి ప్రసంగించాడు. అతని కాలం నాటికే వేదార్థ నిర్ణయంలో మతభేదాలు ఏర్పడినవి. ఆ మతభేదాలు ఈ విధంగా పేర్కొనబడినవి – ఆధిదైవత, ఆధ్యాత్మ, అఖ్యాన, ఐతిహాసిక, నైదాన, నైరుక్త పరివ్రాజిక, యాజ్ఞిక. యాస్కుని నిరుక్తగ్రంథ ప్రభావం తరువాతి వేద భాష్యకారుల మీద చాల కన్పిస్తున్నది. అసలు సాయణాదులు యాస్కుని ఆధారంగానే వేదార్థ నిర్ణయం చేయగలిగారు.

121. అర్థాన్ని బోధించే పద సమూహ సంగ్రహమే నిరుక్తం అని చెప్పిన వారు

(1) సాయణుడు

(2) యాస్కుడు

(3) శాకటాయనుడు

(4) శాకపూణి

122. 'దుఖ్తర్' అనేది ఏ భాషా పదం ?

(1) గ్రీకు (2) జర్మన్

(3) ఫారసీ (4) లాటిన్

123. దుర్గాచార్యుడి అనుసారం నిరుక్త గ్రంథాల సంఖ్య

(1) 14 (2) 12

(3) 16 (4) 10

124. నిరుక్తకారునికి ఇది చాలా అవసరం

(1) శబ్ద జ్ఞానం

(2) అర్థ జ్ఞానం

(3) వ్యాకరణ జ్ఞానం

(4) జిజ్ఞాస

125. నిరుక్తంలో పరిశిష్ఠ రూపంగా ఉన్న అధ్యాయాలు

(1) రెండు (2) నాలుగు

(3) ఆరు (4) పన్నెండు

126. మహాభారతం ఏ పర్వంలో నిరుక్తకారుడు యాస్కుడు స్మరించబడినాడు ?

(1) శాంతి పర్వం

(2) అరణ్య పర్వం

(3) ఆది పర్వం

(4) మౌసల పర్వం

127. యాస్కుడు ఎన్నవ నిరుక్త కారుడు ?

(1) పద్నాలుగవ

(2) పన్నెండవ

(3) పదమూడవ

(4) రెండవ

128. యాస్కుడు పేర్కొన్న నిరుక్తకారుల సంఖ్య

(1) 14 (2) 12

(3) 10 (4) 08

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **129** నుండి **135** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానం రాయండి.

పోలాండ్ దేశం అంటే గుర్తుకొచ్చేవి ఎన్నో నరమేధపు పరాకాష్ఠ ఆష్విట్జ్ కాన్‌సెంట్రేషన్ కాంప్... జరాసంధవధలా మళ్ళీ మళ్ళీ చీల్చబడే విషాద భూమీ... పోలిష్ జోక్స్.... సాహిత్యపరంగా జోసెఫ్ కాన్రాడ్ (లార్డ్ జిమ్, హార్ట్ ఆఫ్ డార్క్‌నెస్, విక్టరీ), మహాకవి జెస్లా మిలాజ్ (హిస్టరీ ఆఫ్ పోలిష్ లిటరేచర్, ది కాప్టివ్ మైండ్, ది వాలీ ఆఫ్ ఇస్సా, ఎంపరర్ ఆఫ్ ది ఎర్త్) సైన్స్ ఫిక్షన్ రచయిత స్టానిస్లా లెమ్ (సొలారిస్) ... సినిమా దర్శకులలో ఆంద్రెజ్ వాజ్డా (యాషెస్ అండ్ డైమండ్స్, కానాల్) రోమన్ పొలాన్‌స్కీ (నైఫ్ ఇన్ ది వాటర్, చైనా టౌన్); నోబెల్ గ్రహీత శాస్త్రవేత్త దంపతులు మదామ్ క్యూరీ, పియర్ క్యూరీ.

ఈ సంవత్సరం సాహిత్యానికి ఇచ్చే నోబెల్ పురస్కారం పోలిష్ కవయిత్రి విస్లావా సింబోర్‌స్కాకి లభించింది. ఈమె క్రాకోవ్ నగరంలో 1923లో జన్మించింది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో తన దేశం జర్మనీ ఆధీనంలో వున్నపుడు ఆమె ఆనాటి న్యాయ విరుద్ధమైన స్కూల్లో క్లాసులకి వెళ్ళేది. 1951-81 మధ్యకాలంలో క్రాకోవ్ లిటరరీ వారపత్రిక 'లిటరాకీ' లో పనిచేసింది.

విస్లావాకి ముందు పోలిష్ రచయితలకి మూడుసార్లు నోబెల్ బహుమతి లభించింది. హెన్రిక్ సీన్‌కీ విక్‌జ్‌కి 'ది ట్యూటానిక్ నైట్స్' అన్న నవలకి 1905లో లభించింది. ఆపైన వ్లాడిస్లా రేమాంట్‌కి 'ది పెజంట్స్' అనే నలకి 1924లోనూ, 1980లో మహాకవి జెస్లా మిలాజ్‌కీ లభించాయి.

సీన్‌కీ విక్‌జ్ రాసిన 'కో వాడిస్ ?' అన్న నవల ఈ శతాబ్దంలో అత్యధికంగా అమ్ముడు పోయిన నవలలో ఒకటి. ఇది విజయవంతమైన హాలీవుడ్ సినిమాగా కూడా వచ్చింది.

ఇగ్నాసీ క్రాసికీ పోలిష్ భాషలో మొదటి నవలని రాశాడు. అది 'ది ఎడ్వెంచర్స్ ఆఫ్ నికొలాయ్ దొస్వియ దెజన్‌స్కీ' (1776).

పోలండ్‌లో ఎన్నో కవిత్వోద్యమాలు వచ్చిపోయాయి. వాటిలో ముఖ్యమైనది రొమాంటిక్ మూవ్‌మెంట్. ఈ ఉద్యమంలోని త్రిమూర్తులు 1. అడమ్ మికీలక్జ్, 2. జూలియస్ పోలాకీ, 3. జిస్‌మంట్ క్రాసిన్‌స్కో.

తర్వాత పాజిటివిజమ్, మెస్సయానిజమ్, యంగ్ పోలండ్, తాత్రాయిజమ్, స్కమందర్ ఉద్యమం వంటివి ఎన్నో వచ్చాయి.

యువ కవులలో ముఖ్యులు ఈవా లిప్‌స్కా జూలియస్ కోర్న్‌హాసర్, పియొతోర్ సోమ్మర్, బ్రొనిస్లా మాజ్. ముఖ్యులైన ఇతర కవులు హెర్బర్ట్,

రోజ్‌వీక్జ్. అతి ముఖ్యుడైన పోలిష్ మహాకవి మిలాజ్ అమెరికాలో ఎక్స్‌పాట్రియేట్‌గా వుంటున్నాడు.

ఈ దేశంలో కవయిత్రులు చాలామంది వున్నారు. వీరిలో ముఖ్యులు ఉర్సులా కోజయోల్ (లామెంట్స్), ఈవా లిప్‌స్కా (కవి ? నేరస్థుడు ? ఉన్మాది?) ఆనా జెలానా (బారోమీటర్ ఫర్ బాడ్ వెదర్); మరియా నూరోవ్‌స్కా (నవలా రచయిత్రి)

సింబోర్‌స్కా రాసినది చాలా తక్కువ. ఆమె ఇంతవరకు రాసినవి 180 కవితలు మాత్రమే. వాటిలో దాదపు 145 కవితల్ని ఆమె తన పరిణితి చెందిన కవిత్వంగా అంగీకరిస్తుంది. మనకి ఎంతో చేరువగా వున్నట్లుగా కనిపించే ప్రపంచాన్ని ఆమె సృష్టిస్తుంది. ఈ ప్రపంచంలో ఆమె మానవ జాతికి తారసపడే ముఖ్యమైన సమస్యల్ని మన ముందుంచుంది.

**129.** కోవాడిస్ అనే నవలను రాసిన వారు

(1) ఇగ్నాసీ క్రాసికీ

(2) సీన్‌కీ వికోజ్

(3) విస్లోవా సింబోర్‌స్కా

(4) ఆడమ్ మికీలక్జ్

**130.** ఈ క్రింది వారిలో ఒకరు పోలాండ్ రొమాంటిక్ ఉద్యమ త్రిమూర్తులలో ఒకరిగా పేరొందారు.

(1) జూలియస్ పోలాకీ

(2) పియెతోర్ సోమ్నర్

(3) ఆనోజెలానా

(4) రోజ్ వీక్జ్

**131.** లిటరాకీ అనేది

(1) సినిమా పేరు

(2) కవి పేరు

(3) నవల పేరు

(4) సాహిత్య వారపత్రిక పేరు

**132.** సాహిత్యంలో నోబెల్ బహుమతి 1980 లో వీరికి వచ్చింది.

(1) జెస్లా మిలాజ్

(2) వ్లాడిస్లారేమాంట్

(3) హెన్రిక్ సీన్‌కి వికిజ్

(4) ఆంద్రెజ్ వాజ్డా

**133.** మరియా నూరోవ్‌స్కా ఒక ______

(1) సినిమా దర్శకురాలు

(2) నోబెల్ బహుమతి గ్రహీత

(3) నవలా రచయిత్రి

(4) సంపాదకురాలు

**134.** పోలిష్ భాషలో తొలి నవల రాసినది ______

(1) ఇగ్నాసీ క్రాసికీ

(2) రోమన్ పొలాన్‌స్కీ

(3) జోసెఫ్ కాన్రాడ్

(4) జెస్లా మిలాజ్

**135.** సింబోర్‌స్కాకి ముందు పోలెండ్ రచయితలు ఎన్నిసార్లు నోబెల్ సాధించారు ?

(1) రెండు (2) మూడు

(3) నాలుగు (4) ఒకటి

**136.** పరిక్రమ/ప్రక్రియ లేఖనానికి ఈ క్రింది వాటిలో దేనిని తప్పని సరిగా అనుసరించాలి ?
(1) పద పరిమితి
(2) అలంకారప్రాయ భాషవాడటం
(3) సంబంధయుక్త సర్వనామాలను వాడటం
(4) భావాలను వ్యవస్థీకరించటం

**137.** లేఖనం అన్నది ______, మరియు ఇది కాదు ______
(1) పరిక్రమం; ఉత్పత్తి (product)
(2) ఉత్పత్తి; పరిక్రమం
(3) పరిక్రమం; చేతిరాత అభ్యాసం
(4) చేతిరాత అభ్యాసం; పరిక్రమం

**138.** విద్యార్థుల లేఖన నైపుణ్యాన్ని అంచనా వేసేటప్పుడు అధ్యాపకుడు ముఖ్యంగా దృష్టి నిలపాల్సిన విషయం.
(1) అలంకారప్రాయమైన భాష
(2) సరియైన స్పెల్లింగ్
(3) వ్యాకరణబద్ధ వాక్య నిర్మాణం
(4) భావాల వ్యక్తీకరణ

**139.** పఠన పూర్వ (ప్రీ-రీడింగ్) కృత్యాలు దేనికొరకు ఉద్దేశించబడినాయి ?
(1) కఠిన పదాలకు అర్థాలు ఇవ్వడానికి.
(2) పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన వ్యాకరణాంశాల సూత్రాల వివరణ కొరకు.
(3) అభ్యాసకుల పఠన అవగాహనను అంచనా వేయుట కొరకు.
(4) విద్యార్థులను పాఠ్యపుస్తకానికి సంబంధించిన పూర్వ విషయ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే విధంగా సంసిద్ధులను చేయటం.

**140.** భారత రాజ్యాంగ 8వ షెడ్యూలులో ఎన్ని భాషలు ఇప్పుడు పేర్కొనబడ్డాయి ?
(1) 16 (2) 20
(3) 22 (4) 24

**141.** ఒక ఉపాధ్యాయురాలు తన తరగతి గదిలో నిజమైన భావ వ్యక్తీకరణ గురించి బోధిస్తూ విద్యార్థులను భిన్న సందర్భాలలో ఎలా ప్రవర్తిస్తారో 'రోల్ ప్లే' చేయమని కోరింది. ఆ తరువాత వారి రోల్ ప్లే నుంచి కొన్ని సంబంధింత సూత్రాలను వివరించేందుకు ప్రయత్నించి, ఆ సూత్రాలను ఉపయోగించే అభ్యాసలను కల్పించింది. ఆమె బోధిస్తున్న విషయం ______
(1) నిర్దేశాత్మక వ్యాకరణం
(2) వ్యాకరణం మాత్రమే
(3) సందర్భానుగత వ్యాకరణం
(4) తార్కిక విధానం (Deductive approach)

**142.** దీని ద్వారా విద్యార్థులందరి అభ్యసన శైలుల అవసరాలను భాషా బోధకుడు పరిపూర్తి చేయగలడు _____
(1) ప్రతి పదాన్ని వివరిస్తూ, అనువదిస్తూ మరియు పాఠాన్ని పరివర్ధిత పరచటం.
(2) క్రమం తప్పకుండా విద్యార్థులను అంచనా కట్టడం.
(3) చదవటానికి మాత్రమే పరిమితం కాకుండా నృత్యం/సంగీతం ఆటలు/చిత్ర లేఖనం తరగతుల్లో పాల్గొనేటట్లు ప్రోత్సహించడం.
(4) వివిధ రకాల విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ఉపాధ్యాయుడు భిన్న బోధనా పద్ధతులు, వ్యూహాలు, అంచనా పద్ధతులను అమలు చేయటం.

**143.** భాష నేర్చుకోవడంలో సామాజిక సంభాషణ ఒక ముఖ్య భూమికను పోషిస్తుంది. ఈ ప్రకటన వీరికి సంబంధించినది

(1) Chomsky (2) Piaget

(3) Vygotsky (4) Skinner

**144.** భాష నైపుణ్యం కలిగి ఉండటానికి ఇది ముఖ్యమైంది.

(1) స్పష్టమైన, సరైన ఉచ్చారణ కలిగి ఉండటం.

(2) సందర్భానికి పరిస్థితికి తగ్గట్లుగా మాట్లాడటం.

(3) మృదువుగా మాట్లాడటం.

(4) అలంకార ప్రాయకంగా మాట్లాడటం.

**145.** భాష నేర్చుకోవడంలో విద్యార్థి ఎదుర్కొంటున్న కచ్చితమైన సమస్యను అర్థం చేసుకునేందుకు ఉపాధ్యాయుడుకి పనికొచ్చే పరీక్ష

(1) Dicrete point test

(2) Diagnostic test

(3) Communicative test

(4) problem solving test

**146.** 'పోర్ట్ ఫోలియో' (Portfolio) విషయంగా ఈ క్రింది వాటిలో ఏ వాక్యం సరైనది ?

(1) రాసే అలవాటును ఇది పెంపొందిస్తుంది.

(2) దీని ప్రధాన ప్రయోజనం విద్యార్థులు చేసిన పనిని సేకరించటం, సురక్షితపరచటం.

(3) అధ్యాపకుల సమయాన్ని ఆదాచేసి, విద్యార్థులను పనిలో నిమగ్నపరచటం.

(4) విద్యార్థి క్రమ పురోగతిని పరిశీలించే వెసులు బాటును అధ్యాపకునికి కల్పించటం.

**147.** 'తాన కల్పన' (Intonation) అనేది దీనిలో తేడా _______

(1) అవయవం (organ)

(2) ధ్వని (sound)

(3) గాలి (air)

(4) శృతి (pitch)

**148.** వాణి ఇంట్లో పెద్దగా ఏమీ మాట్లాడదు. కానీ పాఠశాలలో ఆమె ఎంతో మాట్లాడుతుంది. ఇది ఏమి సూచిస్తున్నదంటే _______

(1) ఆమెకు తన ఇల్లంటే ఎంత మాత్రమూ ఇష్టం లేదు.

(2) పాఠశాలలో ఆమె ఆలోచనలకు గుర్తింపు లభిస్తుంది.

(3) పాఠశాల విద్యార్థులకు ఎంతగానో మాట్లాడే అవకాశాలను కల్పిస్తుంది.

(4) ఉపాధ్యాయిని తరగతి గది క్రమశిక్షణను ఏమాత్రం పట్టించుకోదు.

**149.** భాషా సామర్థ్యంలో ఏ రెండు కారకాలు పొందుపరచబడినాయి ?

(1) సరైన ఉచ్చారణ మరియు దీక్షా పఠనం.

(2) నకలు పత్రి (Transcription) మరియు కుదురైన చేరాత.

(3) కచ్చితత్వం మరియు ధారాళత్వం

(4) స్కిమ్మింగ్ మరియు స్కానింగ్

**150.** భాషా నేర్చుకోవడం ఎప్పుడు సులభమవుతుందటే ?

(1) పాఠ్యపుస్తకాలు బోధించకుంటే

(2) పరీక్షలు లేకుంటే

(3) భాషా సంపన్న వాతావరణం కల్పిస్తే

(4) అధిక సమయం వ్యాకరణానికి కేటాయిస్తే, వల్లెవేయించటం, రాసే ముందు అభ్యాసం చేయిస్తే

# SPACE FOR ROUGH WORK

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్- పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/ room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/ rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/ Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***